


# స్పృహ

జోతశ్రీ

## మా ఇంటిలో

నా చిన్ననాటి రోజుల్లో ఒక కోడి ఉండేది. అది తెల్లగా ఉండేది. దాని ఈకలు మృదువుగా ఉండేవి బలంగా ఉండేది. అది ఎన్ని గుడ్లను పొదగేస్తే అన్ని పిల్లలు చేసేది. ప్రతి పిల్లనూ జాగ్రత్తగా కాపాడు కునేది.

ఒకసారి అది డజను పిల్లలు చేసింది. పిల్లలు పంచులా, తెల్లగా, దూదిలా మృదువుగా ఉండేవి. రోజూ ఒడి నుండి పస్తూనే మేసు కోడికి నూక లేసే వాడిని కోడి తను తినకుండా ముక్కుతో నూకల్ని పొడుస్తూ పిల్లలకు తినడం నేర్పే పద్ధతి చూస్తూ ఆనందించే వాడిని.

ఒకనాడు ఎక్కడ నుంచో ఒక కాకి నూకల కోసకో కోడి పిల్లల కోసకో నాకు తెలీదుగానీ, ప్రహరీ మీద వాలింది.

కాకిని చూసిన్నాతే కోడి కన్నుల్లోకి ఎర్రని జీరలొచ్చాయి. తన భాషలో తన పిల్లలకేదో చెప్పింది. పిల్లలు గుసగుసా చాటు చాటుల్లో నక్కాయి. కోడి రెక్కలాడిస్తూ, కాకిని పొడిచేందుకు ఎగిరింది. కాకిని ఆ చుట్టు ప్రక్కల నుంచి తరిమేసిందాకా శాంతించింది కాదు.

– తన వర్గ ప్రయోజనాన్ని కాపాడుకునేందుకు కోడి చూపిన అప్రమత్తత గుర్తొచ్చినప్పుడల్లా నాకే మనిపిస్తుందంటే . . .

## మా వీధిలో

ఒక గుడిసె నీడలో ఒక గూడుంది. ఆ గూటిలో ఒక పంది.

అది నెల రోజుల క్రితం పది పిల్లల్ని కన్నది. తన కూనల్ని ఎంతో ప్రేమతో నాకుతూ, ముద్దాడుతూ ఆనందిస్తూ ఉండేది. వాటి పొట్టారి కడుపులు నిండడానికి అది గంటకు పైగా కదల కుండా నిలబడి పాలిచ్చేది.

పది పిల్లల్ని చూసి యజమాని మురిసి పోయాడు. అన్నేళ్ళు పెంచితే పదిరెండ్లు ముస్తా యని లెక్కలేశాడు. ఆ డబ్బుతో ఏం చేయాలో కూడా ఆలోచించాడు. అయినా పది పిల్లలకూ పాలిచ్చేంత శక్తి తల్లికి లేదని, రెండు పిల్లల్ని అమ్మేసి తౌడు కొనాలనుకున్నాడు.

ఆ రోజు పిల్లలకు పాలిచ్చి, నచ్చి.. అలసాటంతో గస పెడుతూ పంది నిద్రపోతూంది. పిల్లలు కడుపు నిండిన సంతోషంలో తల్లి చుట్టూనూ ఆడు కొంటున్నాయి. యజమాని సంచిని తీసుకొని గూడు దగ్గరగా వెళ్ళాడు. అడుగుల చప్పుడుకు కళ్ళు తెరిచిన పంది. దగ్గరగా నిలిచిన యజమాని మీదకు భద్రకాళిలా దూకింది. ఇంత కాలం తనను పెంచి, పోషించినందుకు కృతజ్ఞతైనా చూప కుండా అతని కాలి పిక్కను పీకేసింది.

– మనం నీచంగా భావించే పంది, తన పిల్లల్ని తన నుంచి వేరు చేయాలనుకొన్న వ్యక్తిని నిర్దయగా కరిచి, నిరసన తెలియ జెయ్యడం చూసిన నాకే మని పించిందంటే . . .

## మా ఊళ్ళో

వూర కుక్కలు లెక్కకు మించి ఉన్నాయి

ఉన్నోళ్ళు తమ బొచ్చు కుక్కల్ని పెంచినట్లు బిస్కెట్లతో, పాలతో వూరకుక్కల్ని ఎవరూ పెంచరు. అవి అనాథల్లా ఇంటింటికీ తిరిగి కడుపు నింపుకొంటాయి. పెంట దిబ్బల దగ్గర హోటల్ విస్తరాకుల కుండీ దగ్గరా, పటిక మహా దాని చెంతా— అర్ధాకలితో బతుకు తుంటాయి

కొన్ని కొన్ని వూరకుక్కలు పోలీస్ కుక్కల కంటే తెలివైనవి. అవి దొంగల్ని హంతకుల్నీ పసి గడితే, ఇవి మనిషిలోని సానుభూతినీ, ప్రేమనూ పసిగడతాయి. ఆ మనిషి ఇంట వాకిట నిరాహార దీక్షగా నైనా పడి ఉంటాయి. బాధ్యత లేకున్నా రాత్రులందు మొరుగుతాయి. పశువులొస్తే తరిమే స్తాయి. పెరుగొచ్చినా గుర్తిస్తాయి. ఆ విధంగా తమతమ ప్రయోజనంతో ఆశ్రిత వారి సానుభూతిని సంపాయిస్తాయి. పేరంటమ్మ కోసం ఆగి పడే పాట్లు చేసే ఫీట్లు చూసి, అవి ఎంత అలమ్మెనదో తెలుసుకోవచ్చు.

ఎక్కడిదో కుక్క మూడు రోజులుగా మా ఇంటి ముందు కన్పిస్తోంది. చాలా బక్కగా ఉంది. నీరసంగా ఉంది. పేను కొరుకుడు రోగంతో వెంట్రుకలు చాలా వరకు వూడిపోయేయి. గజ్జికురుపులు కనిపిస్తున్నాయి. ముసలాడే దాని కడుపును జాలి, దాని కళ్ళలోని ఆశను చదివి, కొంచెం అన్నం తెచ్చి దాని ముందుంచాను.

అన్నాన్ని చూసిన కుక్క మొహంలోని ఆనంద పికి లెక్కలేదు. తోక ఊపుతూ అన్నం ముట్టుకునే దల్లా గేటు దగ్గర నిలుచున్న నాలో అమ్మైన వూరకుక్కని చూసి, విసృతంగా అరుస్తూ దాని మీదకు దూకింది. దూకిందేగాని, దాన్నేమీ చేయలేక పోయింది. క్రింద పడిపోయింది. అయినా తన కాళ్ళతో గీరుతూ, పళ్ళతో కొరుకుతూ,

నవభారత్ వారి
నూతన ప్రచురణలు



ఈనాటి రచయిత్రులలో
అగ్ర శ్రేణి నవలా రచయిత్రి
పాఠకులకు అత్యంత ప్రియతమ నవలారచయిత్రి

మాదిరెడ్డి సులోచన
మహత్తర నవలలు

| | | | |
|---|---|---|---|
| సృష్టిలో తీయనిది | 15-00 | రాలిన రేకులు | 10-00 |
| కలహంస | 12-50 | మోహన రూప | 10-00 |
| అమృత కలశం | 10-00 | లాహిరి | 10-00 |
| మామూలు మనిషి | 10-00 | అపరంజి | 10-00 |
| వంశాంకురం | 10-00 | సంధ్యారాగం | 7-50 |
| శిక్ష | 10-00 | మరో ప్రేమకథ | 8-00 |

పాఠకలోకాన్ని విశేషంగా పరవశింప చేసిన మాదిరెడ్డి సులోచన
మిగతా నవలలకు మా పూర్తి కేటలాగు పరిశీలించండి.

సెక్స్-సైన్స్

సుఖప్రదమైన దాంపత్యజీవితంలో
సెక్స్ సమస్యల భయాందోళనలను పారద్రోలె
డా॥ సమరం రచనా కానుక
5 భాగములు ఒక్కొక్కటి రు. 7-50

ఈనాడు అందరూ మెచ్చుకుంటున్న నవలలు ఇవే! ఇవే!!

| | | | |
|---|---|---|---|
| కొమ్మూరి వేణుగోపాలరావు | | మానవారణ్యం జి సి. కొండయ్య | 14-00 |
| ప్రేమ నక్షత్రం | 12-50 | తుపాకి గొట్టం-హారతి పళ్ళెం | 10-00 |
| రైలు వెళ్ళిపోయింది | 10-00 | ఏటి కేదాది ఆరుద్ర | 10-00 |
| మనిషికి ఏం కావాలి ? | 7-50 | మహనీయులు " | 6-00 |
| సూర్యుడు దిగిపోయాడు | 6 00 | కె. వి. కృష్ణకుమారి | |
| కోటిగాడు - కె రామలక్ష్మి | 7-50 | ప్రేమిస్తే ఏమవుతుంది ? | 8-00 |
| డాక్టర్ ఐ లవ్‌యూ " | 12-50 | యలమంచిలి రూప్సీలక్ష్మి | |
| కలల వెలుగు మాలతీ చందూర్ | 10-00 | అమృత హృదయాలు | 8-00 |
| యస్ ఆర్ నంది | | మాదవపెద్ది పుణ్యశీలాప్రసాద్ | |
| పిపీలికారణ్యం (మొదటి భాగం) | 10-00 | రాగద్వేషాలు | 7-50 |
| పిపీలికారణ్యం (రెండవ భాగం) | 10-00 | | |

అన్ని బుక్‌స్టాల్స్‌లోనూ లభించును.
అడ్వాన్సు పంపినవారికి మాత్రమే V. P. P. లో పంపబడును.

నవభారత్ బుక్ హౌస్. విజయవాడ 520002


మెరుగుతూ, ఏడుస్తూ ప్రతిఘటించిందే తప్ప భయపడి పారిపోయింది కాదు.

బలహీనమైన గజ్జికుక్క పిడికెడన్నం కోసం బలమైన కుక్క మీదకు యుద్ధానికి తలపడిందే తప్ప, బెదిరి, తలొంచుక పరుగు తీయక పోవడం చూసిన నాకే మనిపించిందంటే . . .

## మా ఊరి చుట్టూ అడవిలో

అందం దాగుంది. ఆహ్లాదం దాగుంది.

ఒకసారి నేను నా క్లాస్ పిల్లలతో పిక్నిక్ వెళ్ళాను. భోజనాలయ్యాక అందరం కలిసి వాగులో పిచ్చుక గూళ్ళు కడుతూ ఆడుకొంటున్నాము. వాగు పక్కనే గిన్నె చెట్టుంది. చెట్టునిండా పళ్ళున్నాయి. అవి తినడానికి తయారుగా ఉన్నాయి.

ఆ చెట్టు క్రింద ఒక పుట్ట ఉంది. ఎన్ని చీమలు ఎన్ని వేలు విసుగూ, విరామం లేకుండా శ్రమించి ఆ పుట్టను పెట్టేయోగాని, అది పెద్ద గుట్టే దిబ్బలా ఉంది. ఏ రకం పుట్టల్లో పాములుంటాయో, పాములుండని పుట్టల గుర్తు లేవో చెప్పాను. పుట్టమీద తారాడే చీమల్ని చూపిస్తూ వాటి సుగుణాల్ని, వాటి వ్యాపకాన్ని వివరించాను.

పెద్ద పిల్లడొకడు పళ్ళకోసం చెట్టెక్కాలనుకొన్నాడు గాని, చెట్టు నిండా ఎర్ర చీమ లున్నాయి. పుట్టమీద నిలబడితే పళ్ళు అందుతాయనుకొని కాలు పెట్టాడు.

అంతే—ఉవ్వెత్తున సైనిక చీమలు పిల్లవాని కాలి మీదకు దాడి చేశాయి. తను కోరంలో కంది పోయేలా కుట్టాయి.

అతిచిన్న కీటకాలు - చీమలు- తమ 'గూడు'ను కాపాడుకునేందుకు ప్రదర్శించిన బలం, బలగాన్ని చూసి నాకే మనిపించిందంటే . . .

## నా దేశంలో-

మెజారిటీ జనం దోపిడీకీ, దౌర్జన్యాలకూ, దురన్యాయాలకూ గురౌతూ, కనీసావసరాలూ, బతుకు భద్రత కరువై విలవిల్లాడుతున్న జనం— ఆ జనం...

తన 'స్వార్థ ప్రయోజనం కోసం' అప్రమత్తత చూపిన కోతిలా—

తన 'ఆనందాన్ని దోచుకునే' వ్యక్తికి నిరసన తెలిపిన పందిలా—

తన 'గూడును కాజేసే' బలమైన కుక్కను ప్రతిఘటించిన గజ్జికుక్కలా—

తన 'గూడును ఛిద్రం చేసే' శత్రువుల్ని ఐక్యంగా ఎదుర్కొన్న చీమల్లా—

ప్రవర్తిస్తే, నా దేశంలో పండిన ధనాన్ని మించిన అందాలు విరబూస్తాయనీ, నా జాతి జీవనంలో కొత్త కాంతులు విరజిమ్ముతాయనీ అనిపించింది. *